# వాస్తవ తెలంగాణ

తెలుగు దినపత్రిక...

VASTHAVA TELANGANA NEWS PAPER

RNI NO:TELTEL/2022/81794








ఆంధ్రప్రదేశ్ - తెలంగాణ   సంపుటి : 11   సంచిక : 303   పేజీలు : 4   వెల: రూ : 2   శనివారం , 23 - మార్చి 2024


# భూటాన్‌లో ప్రధాని మోదీకి ఘన స్వాగతం.



'నైబర్‌హుడ్ ఫస్ట్' విధానంలో భాగంగా భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పొరుగు దేశాలతో సత్సంబంధాలు కొనసాగిస్తున్నారు. ఈ క్రమంలోనే భూటాన్‌తో భారత్‌కు ఉన్న ప్రత్యేక సంబంధాలను మరింత బలోపేతం చేసే లక్ష్యంతో ప్రధాని నరేంద్ర మోదీ రెండు రోజుల రాష్ట్ర పర్యటన నిమిత్తం శుక్రవారం భూటాన్ చేరుకున్నారు. పారో విమానాశ్రయానికి చేరుకున్న మోదీకి ఘన స్వాగతం లభించింది. విమానాశ్రయంలో ఆయనకు భూటాన్ ప్రధాని షెరింగ్ తోబ్గే స్వాగతం పలికారు. పారో అంతర్జాతీయ విమానాశ్రయం నుండి థింపూ వరకు 45 కి.మీ పొడవునా భారత్, భూటాన్ దేశాల జాతీయ జెండాలతో అలంకరించారు. మార్గానికి ఇరువైపులా నిలబడి ఉన్న భూటాన్ ప్రజలు ప్రధాని మోదీకి ఘనస్వాగతం పలికారు. భారత్, భూటాన్ దేశాల మధ్య క్రమం తప్పకుండా ఉన్నత స్థాయి మార్పిడి సంప్రదాయానికి అనుగుణంగా మోదీ ప్రభుత్వం 'నైబర్‌హుడ్ ఫస్ట్ పాలసీ'లో భాగంగా ఈ పర్యటన సాగుతుందని విదేశాంగ మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో తెలిపింది. భూటాన్ ప్రధాని సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ట్విట్టర్ 'ఎక్స్'లో హిందీలో 'భూటాన్‌కు స్వాగతం, నా అన్నయ్యకు' అని రాశారు. గతంలో మోదీ భూటాన్ పర్యటనపై 'ఎక్స్'లో ఓ పోస్ట్ చేశారు. భారత్-భూటాన్ భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేసేందుకు ఉద్దేశించిన వివిధ కార్యక్రమాల్లో భూటాన్‌కు వెళ్తున్నాను. భూటాన్ రాజుతో పాటు భూటాన్ నాల్గవ రాజు, ప్రధాన మంత్రి షెరింగ్ టోబ్‌గేని కలవడానికి సంతోషిస్తున్నాను. అంటూ ట్విట్టర్ వేదికగా రాసుకొచ్చారు.

## మార్చి 31 ఆదివారం కూడా బ్యాంకులు తెరిచే ఉంటాయ్




ప్రతి ఆదివారం ప్రభుత్వ కార్యాలయాలు, స్కూళ్లు, కాలేజీలు, బ్యాంకులకు హాలీడే అనే విషయం అందరికీ తెలిసిందే. కానీ ఈ నెల 31వ తేదీన(ఆదివారం) బ్యాంకులు తెరిచే ఉంటాయని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా(ఆర్‌బీఐ) వెల్లడించింది. దానికి కారణం ఏంటంటే.. మార్చి 31న ఈ ఏడాది ఫైనాన్షియల్ ఇయర్‌లో ఆఖరు రోజు. అందుకే అన్ని బ్యాంకు శాఖలను ఈ నెల 31 ఆదివారం నాడు తెరిచే ఉంచాలని ఆర్‌బీఐ ఆదేశించింది. ఆర్బీఐ ఆదేశాల మేరకు మార్చి 31న బ్యాంకులు తెరిచే ఉంటాయి. ఇది కాకుండా అన్ని ఏజెన్సీ బ్యాంకులు కూడా ఖాతాదారులకు, ప్రజలకు అందుబాటులో ఉంటాయి. తద్వారా రసీదులు, చెల్లింపులకు సంబంధించిన అన్ని ప్రభుత్వ లావాదేవీలు లో నిర్వహించబడతాయని సమాచారం. ఈ నోటిఫికేషన్‌ను ఆర్‌బీఐ చీఫ్ జనరల్ మేనేజర్ సునీల్ టీఎస్ నాయర్ విడుదల చేశారు. ఈ ముఖ్యమైన తేదీలో పనిచేయడానికి 33 ఏజెన్సీ బ్యాంకులను నియమించింది. ఈ జాబితాలో 12 ప్రభుత్వ రంగ బ్యాంకులు ఉన్నాయి. వీటిలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్యాంక్ ఆఫ్ బరోడా వంటి ప్రముఖ పేర్లతో పాటు 20 ప్రైవేట్ రంగ బ్యాంకులు ఉన్నాయి, ఈ ఏర్పాటులో ఏకైక విదేశీ బ్యాంకుకు ప్రాతినిధ్యం వహిస్తుంది. ఈ బ్యాంకులు మార్చి 31న పూర్తి సేవలను అందించనున్నాయి.

## అరుణాచల్ భారత్‌దే : అమెరికా



వాషింగ్టన్ : అరుణాచల్ ప్రదేశ్ తమదేనంటూ మొండివాదన చేస్తున్న చైనాకు గట్టి షాక్ తగిలింది. అరుణాచల్ ప్రదేశ్ ఎప్పటికీ భారత్‌దేనని అమెరికా తేల్చి చెప్పింది. భారత భూభాగంపై చైనా అసంబద్ధ వైఖరిని అమెరికా తీవ్రంగా తప్పుబట్టింది. అమెరికా అధ్యక్ష కార్యాలయంలోని సీనియర్ అధికారి ఒకరు ఈమేరకు తాజాగా ఒక ప్రకటన విడుదల చేశారు. చైనా వాదనను తీవ్రంగా ఖండిస్తున్నామని అమెరికా విదేశాంగ శాఖ ప్రిన్సిపల్ డిప్యూటీ అధికార ప్రతినిధి వేదాంత్ పటేల్ వెల్లడించారు. వాస్తవాధీన రేఖ వెంట ఆ దేశం ఏకపక్షంగా చేస్తున్న ఆక్రమణ యత్నాలను వ్యతిరేకిస్తున్నామని ఆయన స్పష్టం చేశారు. ప్రధాని మోదీ అరుణాచల్ ప్రదేశ్‌లో కొద్ది రోజుల క్రితం జరిపిన పర్యటనపై చైనా అభ్యంతరం వ్యక్తం చేసింది.

## ఎన్నికలంటే భయపడుతున్న బీజేపీ: ఢిల్లీ మంత్రి ఆతిశీ




న్యూఢిల్లీ: కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ఎన్నికలంటే భయపడుతున్నదని ఢిల్లీ విద్యాశాఖ మంత్రి ఆతిశీ ఆరోపించారు. ఢిల్లీ మద్యం పాలసీ కేసును సీబీఐ, ఈడీ గత రెండేళ్లుగా దర్యాప్తు చేస్తున్నప్పటికీ అక్రమాలు జరిగాయడానికి ఒక్క ఆధారం కూడా సేకరించలేకపోయాయని చెప్పారు. ఎన్నికలు సమీపించడంతో కేజ్రీవాల్‌ను నేరుగా ఎదుర్కోలేక దర్యాప్తు సంస్థలతో అరెస్టు చేయించారని విమర్శించారు. మొదటిసారిగా అధికారంలో ఉన్న ఓ ముఖ్యమంత్రిని కేంద్ర ప్రభుత్వం అరెస్టు చేయించిందన్నారు. లోక్‌సభ ఎన్నికల ప్రకటన వెలువడిన తర్వాత ఒక పార్టీ జాతీయ కన్వీనర్‌ను అరెస్టు చేయడం దేశ చరిత్రలో ఇదే తొలిసారని చెప్పారు. ఇది బీజేపీ రాజకీయ కుట్ర అంటూ ఆగ్రహం వ్యక్తంచేశారు. అరవింద్ కేజ్రీవాల్ లోక్‌సభ ఎన్నికల్లో ప్రచారం చేయకూడదని బీజేపీ కోరుకుంటున్నదని, అందుకే ఆయనను అరెస్టు చేశారని ఆరోపించారు. ఇది ఒక పార్టీని కిందిస్థాయి నుంచి దెబ్బతీయడం కాకపోతే మరేంటని ప్రశ్నించారు. లోక్‌సభ ఎన్నికల్లో తాము ఇండియా కూటమితో కలిసి పనిచేస్తున్నామని వెల్లడించారు. అరవింద్ కేజ్రీవాల్‌కు కూటమి నాయకులు సంఘీభావం తెలిపారని పేర్కొన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఇటీవల కాలంలో ఇద్దరు ముఖ్యమంత్రులను అరెస్టు చేశారని, ఓ పార్టీ బ్యాంకు ఖాతాలను సీజ్ చేశారని ఆతిశీ అన్నారు. ఈడీని ఆయుధంగా చేసుకుని రాజకీయాలు చేయడం మానేయాలని బీజేపీకి సూచించారు. తమ పోరాటం వీధుల నుంచి న్యాయస్థానం వరకు సాగుతుందని స్పష్టం చేశారు. దేశంలో ప్రజాస్వామ్యాన్ని సుప్రీంకోర్టు పరిరక్షిస్తుందని ఆశిస్తున్నామని చెప్పారు. కేజ్రీవాల్ భద్రతపై ఆమె ఆందోళన వ్యక్తంచేశారు.

## కేజ్రీవాల్ అరెస్ట్.. దేశ ప్రజాస్వామ్య చరిత్రలో మరో చీకటి రోజు : కేసీఆర్



హైదరాబాద్ : ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ అరెస్టు దేశ ప్రజాస్వామ్య చరిత్రలో మరో చీకటి రోజు అని బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ పేర్కొన్నారు. ప్రతిపక్షాన్ని నామరూపాలు లేకుండా చేయాలనే ఏకైక సంకల్పంతో బీజేపీ వ్యవహరిస్తోంది. మొన్న హేమంత్ సోరెన్, నిన్న కవిత, నేడు కేజ్రీవాల్ ఘటనలే నిదర్శనం అని కేసీఆర్ పేర్కొన్నారు. ఈడీ, సీబీఐ, ఐటీ సహా దర్యాప్తు సంస్థలను కేంద్రం పావులుగా వాడుకుంటోందని కేసీఆర్ ధ్వజమెత్తారు. ప్రజాస్వామ్యానికి గొడ్డలిపెట్టుగా పరిణమిస్తున్న కేంద్రం చర్యలను బీఆర్ఎస్ తీవ్రంగా ఖండిస్తోంది. కేజ్రీవాల్ అరెస్ట్ రాజకీయ ప్రేరేపితమైన అరెస్ట్. అక్రమ కేసులను వెంటనే వెనక్కి తీసుకొని, అరెస్టు చేసిన వారిని వెంటనే విడుదల చేయాలని కేసీఆర్ డిమాండ్ చేశారు.

# హైలైట్స

## ఏప్రిల్ 8న సంపూర్ణ సూర్యగ్రహణం..



ఆ దేశంలో అంధకారం వచ్చే నెల 8న ఖగోళంలో అద్భుతం జరుగనుంది. ఈ ఏడాది మొదటి సంపూర్ణ సూర్యగ్రహణం ఆ రోజున సంభవించనుంది. సాధారణంగా భూమికి సూర్యుడికి మధ్య చంద్రుడు వచ్చినప్పుడు సూర్యగ్రహణం ఏర్పడుతుంది. అప్పుడు కొంత సమయం చీకటిగా మారుతుంది.

## కేజ్రీవాల్ అరెస్టుకు నిరసనగా బీజేపీ కార్యాలయ ముట్టడికి ఆప్ నేతల యత్నం




హైదరాబాద్ : ఢిల్లీ లిక్కర్ పాలసీ కేసులో ఏ పాత్ర లేని ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌ను ఈడీ అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ తెలంగాణ ఆప్ నేతలు శుకవారం నాంపల్లిలోని బీజేపీ కార్యాలయం ముట్టడికి యత్నించారు. దీంతో పోలీసులు జోక్యం చేసుకుని ఆందోళనకారులను అరెస్టు చేశారు. మోదీ హఠావో..దేశ్‌కో బచావో అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఆమ్ ఆద్మీ పార్టీ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్ మాట్లాడుతూ ఉత్తర భారత దేశంలో ఆప్ బలాన్ని చూసి ఎక్కడ ఓడిపోతామనే భయంతోనే ప్రధాని మోదీ ప్రతిపక్ష పార్టీలపై ఈడీని ఉసుగొల్పుతున్నాడని ఆరోపించారు. ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్‌ను బీజేపీ ప్రభుత్వం ప్రతిపక్ష నాయకులను వేటాడేందుకు ఉపయోగించుకుంటుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశంలో ప్రతి పక్షం, ప్రజాస్వామ్యం గొంతును అణిచివేసేందుకు కేంద్రం ఎమర్జెన్సీ పాలన కొనసాగిస్తుందని పేర్కొన్నారు. తక్షణమే అరవింద్ కేజ్రీవాల్ అరెస్టును ఈడీ ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆప్ కోర్ కమిటీ సభ్యులు బుర్ర రాము గౌడ్, డాక్టర్ అన్సారీ, ఎంఏ మజీద్, యువజన విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ విజయ్ మల్లంగి ,మహిళా విభాగం అధ్యక్షురాలు హేమ మల్లోజు,అధికార ప్రతినిధులు జావీద్, అక్షయ్, మదన్ లాల్, హైదర్, టి రాకేష్‌సింగ్, మౌనిక తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణలో ఎంట్రన్స్ ఎగ్జామ్స్ తేదీల్లో మార్పు..



### షెడ్యూల్ కంటే ముందుగానే ఎంసెట్ పరీక్ష

లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో రాష్ట్రంలో జరగాల్సిన పలు ఎంట్రన్స్ టెస్టుల తేదీల్లో మార్పులు జరిగాయి. తెలంగాణ (ఎంసెట్) పరీక్షను షెడ్యూల్ కంటే ముందుగానే నిర్వహించాలని ఉన్నత విద్యామండలి నిర్ణయించింది. అలాగే ఐసెట్ పరీక్షను ఒక్క రోజు పోస్ట్‌పోన్ చేసింది. ముందుగా అనుకున్న షెడ్యూల్ ప్రకారం ఎప్‌సెట్ పరీక్షలు మే 9వ తేదీ నుంచి 12వ తేదీ వరకు జరగాల్సి ఉంది. కానీ తెలంగాణలో లోక్‌సభ ఎన్నికలు మే 13వ తేదీన జరగనున్నాయి. పరీక్షలకు, ఎన్నికల తేదీకి ఒక్క రోజు మాత్రమే గ్యాప్ ఉండటంతో గందరగోళం ఏర్పడే అవకాశం ఉందని భావించిన తెలంగాణ ఉన్నత విద్యామండలి ఎప్ సెట్ తేదీల్లో మార్పులు చేసింది. మే 7, 8వ తేదీల్లో అగ్రికల్చర్, ఫార్మా పరీక్షలు నిర్వహించాలని నిర్ణయించింది. మే 9, 10, 11వ తేదీల్లో ఇంజనీరింగ్ విభాగం పరీక్షలు నిర్వహించనున్నారు. ముందుగా నిర్ణయించిన షెడ్యూల్ ప్రకారం జూన్ 4, 5వ తేదీల్లో ఐసెట్ పరీక్షలు జరగాల్సి ఉంది. కానీ జూన్ 4వ తేదీన పార్లమెంటు ఎన్నికల ఫలితాలు విడుదల కానున్నాయి. ఈ నేపథ్యంలో ఒక రోజు ఆలస్యంగా ఐసెట్ పరీక్ష నిర్వహించాలని తెలంగాణ ఉన్నత విద్యామండలి నిర్ణయించింది. దీని ప్రకారం.. జూన్ 5, 6వ తేదీల్లో ఐసెట్ పరీక్ష జరగనుంది.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసిన కాంగ్రెస్ నేత గడ్డం రవికుమార్





ఉప్పల్, మార్చి 22( వాస్తవ తెలంగాణ ): తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ని వారి నివాసంలో శుక్రవారం సీనియర్ కాంగ్రెస్ నాయకులు గడ్డం రవి కుమార్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థుల విజయం కోసం విచ్చేయాలని గడ్డం రవికుమార్ కు సూచించారు. ఈ సందర్భంగా గడ్డం రవికుమార్ మాట్లాడుతూ జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపు కోసం తన వంతు కృషి చేస్తానని వెల్లడించారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన 6 గ్యారంటీలు అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం సఫలమైందని ప్రజలు పేర్కొంటున్నారని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని రవికుమార్ వెల్లడించారు. ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేరువయ్యేలా అవసరమైన కార్యక్రమాలు రూపొందిస్తానని వెల్లడించారు.

# శాస్త్రీయ విద్యా ట్రస్ట్ ప్రారంభోత్సవ కార్యక్రమం లో పాల్గొన్న ఎమ్మెల్యే బండారి లక్ష్మా రెడ్డి







కాప్రా, మార్చి 22 ( వాస్తవ తెలంగాణ): ఏ ఎస్ రావు నగర్, డాక్టర్.హెూంజీ బాబా , డాక్టర్.విక్రమ్ సారాభాయి సైంటిఫిక్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్ ప్రారంబోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి , అంబర్ పేట్ ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ఎడ్యుకేషనల్ ట్రస్టులు అనేది విద్యా ప్రయోజనాల కోసం ప్రత్యేకంగా నిధులను నిర్వహించడానికి ఏర్పాటు చేసారని విద్యార్థులు లేదా విద్యాసంస్థలు వంటి లబ్ధిదారులకు ఆర్థిక సహాయాన్ని అందించే ఉద్దేశ్యంతో ఈ సంస్థను స్థాపించారని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమం లో మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు, వెంకటేష్, ట్రస్ట్ సంబంధికులు సిద్దార్ద్, సోమరాజు,బి. గణేష్ రావు, నాగేశ్వరావు, తదితరులు ఈ పాల్గోన్నారు.

# టి ఎక్స్ హాస్పిటల్స్ సెకండ్ హార్ట్ ఎమర్జెన్సీ రిలీఫ్ సెంటర్( ఈఎంఆర్ ) ప్రారంభం






హైదరాబాద్ మార్చి 22( వాస్తవ తెలంగాణ ): టి ఎక్స్ హాస్పిటల్స్ సెకండ్ హార్ట్ ఎమర్జెన్సీ రిలీఫ్ సెంటర్ (ఈఎంఆర్) గ్రాండ్ ప్రారంభోత్సవంతో అత్యవసర వైద్య సంరక్షణలో ఒక ముఖ్యమైన మైలురాయిని గుర్తించింది. ప్రిన్సిపల్ చీఫ్ మెడికల్ డైరెక్టర్ డా.సి.కె.వెంకటేశ్వర్లు, డివిజనల్ రైల్వే మేనేజర్ లోకేష్ విష్ణోయ్, చీఫ్ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్.కె.అనురాధతో సహా ప్రముఖులు హాజరయ్యారు. అందుబాటు మరియు ప్రావీణ్యతతో కూడిన అత్యవసర వైద్య సేవల ప్రాముఖ్యతను తెలియజేసారు.ప్రారంభోత్సవ వేడుకలో, అత్యవసర సమయాల్లో పునరుజ్జీవనం, ప్రథమ చికిత్స మరియు గాయాల నిర్వహణతో సహా కీలకమైన సహాయాన్ని అందించడంలో ఈఎంఆర్ కేంద్రాలు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు . డాక్టర్ సి కె వెంకటేశ్వర్లు , డాక్టర్ అనురాధ వంటి , అనుభజ్ఞులైన వైద్యుల తో అత్యవసర వైద్య అవసరాలను సమర్థవంతంగా అందించడానికి ఈఎంఆర్ కేంద్రాలు ఉపయోగబడతాయని తెలిపారు. ఈ సందర్భంగా టిఎక్స్ హాస్పిటల్స్ చైర్మన్ డాక్టర్ కీర్తికర్ రెడ్డి మాట్లాడుతూ, ఎటువంటి అత్యవసర పరిస్థితికైనా నిరాడంబరమైన సహాయాన్ని అందజేస్తూ అంకితభావంతో కూడిన వైద్య నిపుణుల బృందంతో 24 గంటలూ ఈఎంఆర్ సదుపాయాన్ని అందిస్తామని హామీ ఇచ్చారు. టి ఎక్స్ హాస్పిటల్స్ మరియు సెకండ్ హార్ట్ ఫిజియో ఫౌండేషన్ భాగస్వామ్యంతో స్థాపించబడిన సహకార ప్రయత్నాలకు నిదర్శనం. సెకండ్ హార్ట్ ఫిజియో ఫౌండేషన్‌కు ప్రాతినిధ్యం వహిస్తున్న డా. అర్చన, ఆరోగ్య సంరక్షణ కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లడంలో మరియు ఆరోగ్యము యొక్క ప్రాముఖ్యతను వివరిస్తూ, సమాజ సంక్షేమం పట్ల భాగస్వామ్య బాధ్యత యొక్క భావాన్ని ప్రతిధ్వనించారు.లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ 320 ఏ ప్రతినిధి వేణు గోపాల్‌తో కలిసి నిర్వహించబడిన ఈ కార్యక్రమం సమాజ సేవ మరియు దాతృత్వ స్ఫూర్తికి ఉదాహరణ గా నిలుస్తుంది. శ్రీకాంత్ వొడ్నాల సద్భావన మరియు సేవ యొక్క సామూహిక భావాన్ని ప్రతిబింబిస్తూ సమాజానికి సేవ చేసే అవకాశం ఇచ్చినందుకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.శ్రీ బాలాజీ కాచిగూడ స్టేషన్ డైరెక్టర్ జగన్ మోహన్ రెడ్డి, స్టేషన్ హెల్త్ ఇన్‌స్పెక్టర్ , టి ఎక్స్ హాస్పిటల్స్ కాచిగూడ శాఖ కార్య నిర్వహణ అధికారి , అంకితభావంతో పనిచేసే సిబ్బంది యొక్క అమూల్యమైన సహకారం, ఈ కీలకమైన ఆరోగ్య సంరక్షణ కార్యక్రమం విజయవంతం కావడానికి దోహద పడ్డాయని వెల్లడించారు.

# బిజెపి తూప్రాన్ మున్సిపల్ శాఖ అధ్యక్షులుగా జానకిరామ్ గౌడ్.



నియామక పత్రం అందించిన: జిల్లా అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్

తూప్రాన్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ : తూప్రాన్ మున్సిపాలిటీ భారతీయ జనతా పార్టీ అధ్యక్షులుగా భూమన్న గారి జానకిరామ్ గౌడ్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు బిజెపి జిల్లా అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్ పేర్కొన్నారు.. రానున్న పార్లమెంటు ఎన్నికల్లో రఘునందన్ రావును భారీ మెజార్టీతో గెలిపించాలని భారతదేశంలో మళ్లీ మోడీ రాజ్యం రావాలంటే ప్రతి ఒక్కరు బిజెపికి ఓటు వేయాలని జిల్లా అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్ పేర్కొన్నారు అనంతరం జానకిరామ్ గౌడ్ కు నియామక పత్రాన్ని అందించారు . నూతనంగా ఎన్నికైన జానకిరామ్ గౌడ్, మెదక్ ఎంపీ అభ్యర్థి రఘునందన్ రావు ను కలిసి ఆయన ఆశీర్వాదాలు తీసుకున్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఓబీసీ మెంబర్ బండారు దుర్గరాజు యాదవ్, మాజీ మున్సిపల్ శాఖ అధ్యక్షులు మహేష్ గౌడ్, ఓ బి సి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు స్వర్గం మురళి, దాటి విట్టల్, కార్తీక్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు..

# తూప్రాన్ మున్సిపల్ పట్టణ పరిధిలో నల్ల రుసుమును రద్దు చేయండి



తూప్రాన్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ : తూప్రాన్ మున్సిపల్ పరిధిలో నీటి నల్ల రుసుము 100 రూపాయలు రద్దు చేయాలని తూప్రాన్ పట్టణ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్మన్ కు వినతి పత్రం అందజేశారు తూప్రాన్ మున్సిపల్ పరిధిలో కోతుల బెడద, కుక్కల బెడద చాలా ఎక్కువగా ఉందని వాటిని నివారించాలని కోరారు బ్రాహ్మణపల్లి వెంకటాపూర్ డంపింగ్ యార్డ్‌లో గాలి, నీరు వాయు కాలుష్యం అవుతుందని వాటిని నివారించాలని కోరారు, వెంకటాపూర్లో క్రీడా ప్రాంగణం మరియు ఓపెన్ జిమ్ ఏర్పాటు చేయాలని కోరారు మున్సిపల్ పరిధిలో పదో వార్డు గ్రామ ప్రజలు కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు నూతనంగా ఎన్నికైన చైర్మన్ జ్యోతి ని కలిసి శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు, ఈ కార్యక్రమంలో చింత రాజు రెడ్డి, సత్యనారాయణ, రవి, యాదగిరి, ఎల్లారెడ్డి , రవి, రఘుపతి, మహేందర్ రెడ్డి, రమేష్ ,తిరుపతి గౌడ్, సంజయ్, నిశాంత్ ,అనిల్, గోవర్ధన్ రెడ్డి, బిక్షపతి, కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు

# లక్ష్మి నగర్ కాలనీ డ్రైనేజీ సమస్యను పరిష్కరిస్తా : ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మా రెడ్డి





ఉప్పల్, మార్చి 22 ( వాస్తవ తెలంగాణ ): ఉదయం వాకింగ్ లో భాగంగా శుక్రవారం లక్ష్మీనగర్ కాలనీ లో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పర్యటించి కాలనీ లో ప్రదాన సమస్యలను అడిగి తెలుసుకున్నారు కాలనీ వాసుల ప్రదాన సమస్య డ్రైనేజ్ సమస్య అని ఎమ్మెల్యే కి వివరించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ కాలనీ లో ఉన్న డ్రైనేజ్ సమస్యను శాశ్వతంగా పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు,సంబందిత అధికారులతో కుడా మట్లాడారు,త్వరలో పనులు పుర్తి అయ్యేలా చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు పాల్గొన్నారు.

# నిరుద్యోగ యువతీ యువకులకు శిక్షణ ఉద్యోగ అవకాశాలు



మనోహరబాద్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ : మెదక్ జిల్లా మనోహరబాద్ మండలం కూచారం మరియు మనోహరాబాద్ మండల పరిసర గ్రామాల యువతీ యువకులకు ఉద్యోగ అవకాశాలను ఈ ఆదివారం 24/03/24 కూచారం గ్రామంలోని ఫంక్షన్ హాలులో నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాల కోసం అప్లికేషన్లు తీసుకోవడం జరుగుతుందని, ఆసక్తి గల యువతీ యు-వకులు ఆదివారం కూచారం గ్రామానికి రాగలరు. ఉద్యోగ వివరాలు, పురుషులకు, కార్గో అసిస్టెంట్, సెక్యూరిటీ ఆపరేషన్స్, నర్సింగ్ అసిస్టెంట్, ఫీల్డ్ మేనేజర్ మహిళలకు,నర్సింగ్ అసిస్టెంట్, నర్సు, టెలీ కాలర్స్, స్పా థెరపిస్ట్, డాటా ఎంట్రీ ఆపరేటర్, అకౌంటెంట్స్. నెలకు జీతం: 13,000-20,000 వరకు ఉద్యోగం మరియు అర్హతను బట్టి సాలరీ ఉంటుందని అర్హతలు:10వ తరగతి పాస్, ఇంటర్ పాస్ మరియు 10వ తరగతి వరకు చదువుకున్న వాళ్ళు. గమనిక: ఆధార్ కార్డు జిరాక్సు మరియు ఒక పాస్‌పోర్టు ఫోటో తీసుకురాగలరు.తేది:24/03/24 సమయం: ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు వరకు. వేదిక కూచారం ఫంక్షన్ హాల్ లో నిర్వహించడం జరుగుతుందని, సంప్రదించాల్సిన నెంబర్ నాయిని ఉదయ్ రంజన్ గౌడ్ 8019373789 , సంప్రదించగలరు

# రాజకీయ పార్టీల ప్రతినిధులతో డిఆర్ఓ సమావేశం

సంగారెడ్డి వాస్తవ న్యూస్ ప్రతినిధి : సంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో రాజకీయ పార్టీల ప్రతినిధులతో వీఆర్వో శుక్రవారం సమావేశం నిర్వహించారు ఆమె మాట్లాడుతూ ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చినందున రాజకీయ సభలు సమావేశాలు. ర్యాలీలను వివిధ యాప్ లో దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు సమావేశంలో వివిధ పార్టీల నేతలు ప్రతినిధులు డిఆర్ఓ గారు పాల్గొన్నారు. జిల్లాలో ఎటువంటి అగ్రైతాలకు పాల్పడిన కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.



# అంత్యక్రియలకు యువనేత ఆర్థిక సాయం

జిన్నారం,వాస్తవ తెలంగాణ న్యూస్:సంగారెడ్డి జిల్లా బొల్లారం మున్సిపాలిటీ పరిధిలోని జ్యోతి నగర్ కాలనీకి చెందిన రాజు అనే వ్యక్తి అనారోగ్యంతో శుక్రవారం మృతి చెందాడు. స్థానికుల ద్వారా విషయం తెలుసుకున్న కాంగ్రెస్ యువత నాయకులు వి. ప్రవీణ్ రెడ్డి బాధిత కుటుంబాన్ని పరామర్శించి అంత్యక్రియల నిమిత్తం 7 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. కష్టకాలంలో అండగా నిలిచిన యువ బాధిత కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.



# మాజీ సర్పంచ్ కుమార్తె భౌతిక కాయానికి నివాళులర్పించిన మేకపాటి



ఉదయగిరి వాస్తవ తెలంగాణ ప్రతినిధి :ఉదయగిరి మాజీ సర్పంచ్ షేక్ గాజుల జాఫర్ సాహెబ్ కుమార్తె అనారోగ్యంతో మృతి చెందారు విషయం తెలుసుకున్న మేకపాటి రాజమోహన్ రెడ్డి ఆమె నివాసానికి వచ్చి భౌతిక గాయానికి నివాళు లర్పించారు ఆమె కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలుపుతూ వారి కుటుంబ సభ్యులకు మనో ధైర్యాన్ని నింపారు

# కాంగ్రెస్ పార్టీ సర్వసభ సమావేశానికి ప్రతి ఒక్కరూ హాజరు కావాలి




వాస్తవ తెలంగాణ న్యూస్/అల్వాల్, (జిహెచ్ఎంసి):-మల్కాజిగిరి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సర్వసభా సమావేశం శనివారం లక్ష్మీ సాయి గార్డెన్ మల్కాజిగిరిలో జరుగుతుందని సర్కిల్ కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరుకావాలని,మైనంపల్లి హనుమంతరావు పాత నివాసం అల్వాల్ లో జరిగిన సమావేశంలో పేర్కొన్నారు. నిమ్మ అశోక్ రెడ్డి అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేశారు.వారు మాట్లాడుతూ బూతు లెవెల్ గా పార్టీని పటిష్టం చేయాలని కార్యకర్తలను కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు సిఎల్ యాదగిరి బొబ్బిలి సురేందర్ రెడ్డి,రాజా సింహారెడ్డి చిట్టిబాబు,లక్ష్మి కాంత్ రెడ్డి, కృష్ణ గౌడ్,భాస్కర్,శ్రీనివాస్ గౌడ్,నాగేశ్వరరావు,సూర్య కిరణ్, బలవంత రెడ్డి ,శివ కుమార్,కృష్ణారెడ్డి,అశోక్ కుమార్,ఉదయ్,దేవేందర్, శేఖర్,మధు,వెంకటేష్, దేవేందర్,శశాంక్ రెడ్డి,సంతోష్ సాగర్,శకుంతల

# అసాధ్యాన్ని సుసధ్యం చేసిన ఘనత మోదిదే మాజీ ఎమ్మెల్యే రఘునందన్ రావు





సదాశివపేట,వాస్తవ తెలంగాణ న్యూస్: సంగారెడ్డి జిల్లా సదాశివపేట మండలం: ఆత్మకూర్ గ్రామంలో బూత్ కార్యక్రమంలో సమావేశం పాల్గొన్న మెదక్ ఎంపీ రఘునందరావు అసాధ్యాన్ని సుసథ్యం చేసిన ఘనత మోదీ అని దుబ్బాక మాజీ ఎమ్మెల్యే మెదక్ బిజెపి ఎంపీ అభ్యర్థి ఎంపీ రఘునందరావు అన్నారు సదాశివపేట మండల్ బిజెపి బూత్ కమిటీలను సమావేశంలో ఆయన మాట్లాడు ఆర్టికల్.370 నీ పని నిమిషాల్లో రద్దుచేసి జమ్ము కాశ్మీర్ పూర్తిస్థాయిలో భారత దేశంలో కలిపిన ఘనత మోడీకి దక్కుతుంది ఆనాయకత్వంలో మనస్పార్ధాలు ఉంటే పక్కకు పెట్టి సమన్వయం తో పనిచేయాలని పిలుపునిచ్చారు.

# సంగారెడ్డి: ఘనంగా శ్రీ శ్రీ జగద్గురు రేణుక ఆచార్యుల జయంతి వేడుకలు.

సంగారెడ్డి పట్టణంలో రాష్ట్ర వీర శైవ లింగాయత్ లింగ బలిజ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం శ్రీ శ్రీ జగద్గురు రేణుక ఆచార్యుల జయంతి ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు ధనుంజయ జిల్లా అధ్యక్షులు పృథ్వీరాజ్ కార్యనిర్వక అధ్యక్షులు శ్రీకాంత్ ప్రధాన కార్యదర్శి మల్లికార్జున పాటిల్ ఉప కోశాధికారి శివకుమార్ అధ్యక్షులు రాజేశ్వరి స్వామి శరత్ప్రసాద్ సంగిశెట్టిలు పాల్గొన్నారు.



# సంగారెడ్డి ఆటో డ్రైవర్లు నిబంధనలు పాటించాలి



సంగారెడ్డి వాస్తవ తెలంగాణ ప్రతినిధి :సంగారెడ్డి పట్టణంలో ఆటో డ్రైవర్లు ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించి తిరుగుచున్నారు కాబట్టి వారికి తగిన సూచనలు ఇస్తున్నాము. డ్రైవర్లు ట్రాఫిక్ నిబంధనలను తప్పకుండా పాటించాలని పట్టణ సిఐ భాస్కర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆటోలను రాంగ్రోడ్లో తిప్పడం రోడ్డుపై ఆపడం చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించినట్లు తెలిపారు ట్రాఫిక్ నిబంధనలు పాటించని పోలీస్ లకు సహకరించని వారిని కఠిన చర్యలు తీసుకుంటామని సూచించారు.

# మల్కాజిగిరి పార్లమెంటు నుంచి కాంగ్రెస్‌నే గెలిపించండి





**-మంత్రి తుమ్మల నాగేశ్వర రావు**

**ఉప్పల్, మార్చి 22( వాస్తవ తెలంగాణ ):** తిరుమల్ గిరి జయలక్ష్మి గార్డెన్స్ లో జరిగిన మల్కాజ్గిరి పార్లమెంట్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశానికి మంత్రి తుమ్మల నాగేశ్వ-రరావు విచ్చేసి మాట్లాడారు.రాష్ట్రంలో పార్లమెంటు ఎన్నికల తర్వాత బీఆర్ఎస్‌కు అడ్రస్ ఉండదన్నారు. పదేళ్ల రాష్ట్రంలోని సంస్థలను, వ్యవస్థలను నాశనం చేసిందని దుయ్యబట్టారు. మల్కాజిగిరి పార్లమెంట్ స్థానం నుంచి గతంలో రేవంత్‌రెడ్డికి భారీ మెజారిటీ ఇచ్చారన్నారు. ఇప్పుడు రాబోయే ఎన్నికలలోనూ ఇదే తరహాలో కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో 16 ఎంపీ స్థానాలలో కాంగ్రెస్‌నే గెలువబోతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో జిల్లా ఇంచార్జి మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు ,మైనంపల్లి హనుమంత్ రావు ,జిల్లా అధ్యక్షుడు సింగి రెడ్డి హరివర్ధన్‌రెడ్డి ,ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి ,సీనియర్ నాయకులు మళ్లీపెద్ది సుధీర్ రెడ్డి ,నర్సారెడ్డి భూపతి రెడ్డి ,వెన్నలమ్మ ,కొలను హనుమంతు రెడ్డి ,తోటకూర వజ్రష్ యాదవ్ ,బండి రమేష్ పాల్గొన్నారు.

# నిరుపేదలకు అన్నదానం



ఉదయగిరి మార్చ్ 22 వాస్తవ తెలంగాణ ప్రతినిధి : ఉదయగిరి స్టేట్ పేటలో నిర్వహిస్తున్న మదర్ థెరీసా ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో మర్రిపాడు మండలం కంప సముద్రం గ్రామానికి చెందిన విజయ్ కుమార్ శుక్రవారం 20 మంది నిరుపేదలకు అన్నదానం చేశారు. తన కుమారుడు అయిన జస్టిన్ అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవలనే కోలుకొని సంపూర్ణ ఆరోగ్యవంతుడయ్యాడని ఆ సంతోషంతో ఒక పూట పేదల ఆకలి తీర్చాలి అన్న ఉద్దేశంతో ముందుకొచ్చి అన్నదాన కార్యక్రమం చేశారనిమదర్ తెరిసా ఫౌండేషన్ నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ నిర్వాహకులు జయసుధ తో పాటు దాత విజయకుమార్ తదితరులు లున్నారు.

# హైలెవల్ కెనాల్ పూర్తితో సమృద్ధిగా సాగునీరు : మాజీ ఎంపీ మేకపాటి

**బాటలో రచ్చబండ కార్యక్రమం నిర్వహణ**



మర్రిపాడు (వాస్తవ తెలంగాణ ప్రతినిధి ):ఆత్మకూరు, ఉదయగిరి నియోజకవర్గాల మెట్ట ప్రాంతాలకు పూర్తిస్థాయిలో సమృద్ధిగా సాగునీరు అందించేందుకు హైలెవల్ కెనాల్ నిర్మాణాన్ని ప్రారంభించారని, రానున్న 3 సంవత్సరాల కాలంలో దానిని ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి తప్పక పూర్తి చేస్తారని నెల్లూరు పార్లమెంట్ మాజీ సభ్యులు మేకపాటి రాజమోహన్ రెడ్డి అన్నారు. శుక్రవారం మర్రిపాడు మండలం బాటలో ప్రజలు, ప్రజాప్రతినిధులు, నాయకులతో కలసి రచ్చబండ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు ఆయన దృష్టికి పలు సమస్యలను తీసుకొచ్చారు. యేనేపల్లి ఎస్సీ కాలనీలో వాటర్ ప్లాంట్, తమ గ్రామాల్లోని భూములను అటవీశాఖ నుండి మినహాయింపుకు ప్రభుత్వం ద్వారా చర్యలు తీసుకోవాలని, హైలెవల్ కెనాల్ ద్వారా నాగినేనిగుంట, బాట, సింగనపల్లి గ్రామాలకు సాగునీటిని అందించాలి, గ్రామాల్లో అవసరమైన మౌళిక సదుపాయాలను పూర్తి చేయాలని, బీసీ కాలనీలో అర్హులైన వారికి ఇళ్ల పట్టాలు అందచేయాలని మాజీ ఎంపీ దృష్టికి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆత్మకూరు నియోజకవర్గ సమగ్రాభివృద్ధి తమ కుటుంబ బాధ్యత అని, నాలుగు దశాబ్దాలుగా ప్రజల కోరిన ప్రతి సమస్యను పరిష్కరిస్తూనే ఉన్నామని, ముఖ్యంగా మర్రిపాడు మండలంలోని ప్రతి గ్రామానికి సాగునీటిని అందించి సస్యశ్యామలం చేసేలా హైలెవల్ కెనాల్ ఏర్పాటుకు అప్పట్లో దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లామని అన్నారు. రానున్న మూడేళ్ల కాలంలో హైలెవల్ కెనాల్ పనులను పూర్తి చేసి ఆత్మకూరు, ఉదయగిరి నియోజకవర్గాల్లో ప్రతి ఎకరాకు నీటిని అందచేస్తామని అన్నారు. గ్రామస్తులు తెలిపిన ప్రతి సమస్యను పరిష్కరించేలా చూస్తామని అన్నారు. ప్రజలు ఇప్పటి వరకు అందుకున్న సంక్షేమ పథకాల గురించి తెలుసుకుని సంతృప్తి వ్యక్తం చేశారు. రానున్న ఎన్నికలు ఎంతో కీలకమైనవని, సంక్షేమ ప్రభుత్వం కొనసాగేందుకు ప్రజలు బాధ్యత తీసుకోవాలన్నారు. నెల్లూరు పార్లమెంట్ సభ్యునిగా రాజ్యసభ సభ్యుడు వీ విజయసాయిరెడ్డి, ఆత్మకూరు ఎమ్మెల్యేగా తమ కుమారుడు విక్రమ్ రెడ్డి పోటి చేస్తున్నారని, వీరిని అత్యధిక మెజారిటితో గెలిపించాలని కోరారు.

# మల్కాజ్గిరి పార్లమెంట్ అభ్యర్థి సునీత మహేందర్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలి

వాస్తవ తెలంగాణ న్యూస్/అల్వాల్, (జిహెచ్ఎంసి):-అల్వాల్ సర్కిల్



పరిధిలోని జయలక్ష్మి గార్డెన్స్ లో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు సమావేశంలో మల్కాజ్గిరి పార్లమెంట్ అభ్యర్థిని సీఎం రేవంత్ రెడ్డి బలపరిచిన రేవంత్ రెడ్డి బలపరిచిన అభ్యర్థి సునీత మహేందర్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని గెలిపించాలని.గత పదిసంవత్సరాలుగా బిఆర్ఎస్ పాలించిన నిరంకుశ పాలనను చూసి ప్రజలంతా కాంగ్రెస్ పార్టీని గెలిపించడం జరిగింది.ఇప్పుడు కూడా రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో రేవంత్ రెడ్డిని ఎలా అయితే మల్కాజ్గిరి ఎంపీగా గెలిపించారు.అలాగే సునీత మహేందర్ రెడ్డిని గెలిపించి కాంగ్రెస్ పార్టీ నాయకత్వాన్ని అలాగే రేవంత్ రెడ్డి నాయకత్వాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రతి ఒక్కరు ఈ 50 రోజులు నిస్వార్థంగా పార్టీకి పనిచేసే భారీ మెజారిటీతో సునీత మహేందర్ రెడ్డి ని గెలిపించాలని మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు తెలియజేశాడు.కాంగ్రెస్ పార్టీలో నాయకులు కార్యకర్తలు ప్రతి ఒక్కరు పార్టీకి విధేయులై పార్టీకి న్యాయం జరిగే విధంగా ప్రతి ఒక్కరూ పోరాటం చేయాలి.కానీ ఎవరికి అమ్ముడు పోకుండా నీతి నిజాయితీగా పోరాటం చేసి భారీ మెజారిటీతో సునీత మహేందర్ రెడ్డిని గెలిపించి మనందరం పార్లమెంటుకు పంపించాల్సిన బాధ్యత మన అందరి పైన ఉన్నదని మరొక్కసారి జ్ఞాపకం చేసిన మైనంపల్లి హనుమంతురావు. రాజకీయాలను పైసలమాయం చేసింది బిఆర్ఎస్ ప్రభుత్వం అలాంటి రాజకీయాలకు మనము తావివ్వకుండా సర్పంచ్ కానీ కార్పొరేటర్ కానీ చైర్మన్ కానీ ఏ పదవులు అయినా సరే



నిజాయితీగా పోరాడి గెలిచి ప్రజలచే తీర్పు తీర్చుకున్నాకే రాజకీయాల్లోకి స్వాగతించాలి.కానీ డబ్బులకు అమ్ముడు పోకుండా ఉండి రాజకీయాం చెయ్యండి ప్రతి ఒక్కరు సిస్టం ని ఫాలో అవుతూ నిజాయితీగా కాంగ్రెస్ పార్టీకి సేవ చేస్తే చాలు మనం మల్కాజిగిరి నుండి సునీత మహేందర్ రెడ్డిని గెలిపించుకోవచ్చు అని వ్యక్తం చేశాడు.సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడి, సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి,నక్క ప్రభాకర్ గౌడ్,భూపాల్ రెడ్డి, గణేష్,నాయకులు సిఎల్ యాదగిరి,బొబ్బిలి సురేందర్ రెడ్డి,రాజా సింహారెడ్డి, చిట్టిబాబు,లక్ష్మి కాంత్ రెడ్డి, కృష్ణ గౌడ్,భాస్కర్,శ్రీనివాస్ గౌడ్,నాగేశ్వరరావు,సూర్య కిరణ్,బలవంత రెడ్డి,శివ కుమార్, కృష్ణారెడ్డి, అశోక్ కుమార్, ఉదయ్, దేవేందర్, శేఖర్, మధు, వెంకటేష్, దేవేందర్, శశాంక్ రెడ్డి, సంతోష్ సాగర్ ,శకుంతల నాయుడు, బబిత, గాయత్రి లక్ష్మి, కామేశ్వరి, సరోజ పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపిద్దాం మైనంపల్లి హనుమంతరావు

వాస్తవ తెలంగాణ రిపోర్టర్ మల్కాజిగిరి :మల్కాజ్గిరి పార్లమెంట్ కంటోన్మెంట్ అసెంబ్లీ నియోజకవర్గాల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తల సమీవేశానికి ముఖ్య అతిథిగా హాజరైన మల్కాజ్గిరి మాజీ శాసన సభ్యులు మైనంపల్లి హనుమంత్ రావు మల్కాజ్గిరి కాంగ్రెస్ పార్లమెంటరి అభ్యర్థి పట్నం సునీతా మహేందర్ రెడ్డి , ఎం.ఎల్.సి శ్రీ పట్నం మహేందర్ రెడ్డి గారు, కంటోన్మెంట్ అసెంబ్లీ అభ్యర్థి శ్రీ గణేష్ , గద్దర్ వెన్నెల గారు, కంటోన్మెంట్ మాజీ వైస్ చైర్మన్ జయ ప్రకాష్ , స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# ప్రజాసేవే నా జీవితాశయం

**వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల**



**వైసీపీ అభ్యర్థి ఆదాలకు బ్రహ్మరథం పట్టిన గ్రామీణ ప్రజలు**



నెల్లూరు (వాస్తవ తెలంగాణ బ్యూరో ఇంచార్జ్ ): ప్రజాసేవే జీవిత ఆశయంగా రాజకీయాల్లో ఉన్నానని, తాను ఎక్కడ ప్రాతినిధ్యం వహిస్తే ఆ ప్రాంతం అభివృద్ధిని మాత్రమే ఆకాంక్షించి రాజకీయాలు చేస్తానని, ఎలాంటి స్వార్థపూరితమైన కార్యక్రమాలు చేయడం తనకు తెలియదని నెల్లూరు రూరల్ వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి స్పష్టం చేశారు. వచ్చే ఎన్నికల్లో పోటీ చేస్తున్న వారిలో మంచి పనులు చేసే మంచి వారు కావాలో..? స్వార్థపూరితమైన రౌడీ రాజకీయాలు చేసే వ్యక్తులు కావాలో..? ప్రజలు ఒకసారి ఆలోచించుకోవాలని రూరల్ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి సూచించారు. మే నెల 13వ తేదీ జరగనున్న సార్వత్రిక ఎన్నికల ప్రక్రియలో భాగంగా భాగంగా నెల్లూరు రూరల్ నియోజకవర్గం నుండి వైస్సార్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఆదాల ప్రభాకర్ రెడ్డి శుక్రవారం రూరల్ మండలంలోని కొమరపూడి ములుముడి గ్రామాలలో ఇంటింటా ఎన్నికల ప్రచారాన్ని చేపట్టారు. ముందుగా ఆయన కొమరపూడి గ్రామం నుండి ఇంటింటా ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు. అనంతరం ములుముడి గ్రామంలో స్థానిక వైస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, అభిమానులతో కలసి ఇంటింటా ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. కొమరపూడి, ములముడి గ్రామాలలో ఇంటింటా ఎన్నికల ప్రచారం చేసేందుకు విచ్చేసిన నెల్లూరు రూరల్ నియోజకవర్గం వైస్సార్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డికి ఇరుగ్రామాల ప్రజలు, నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం అందించి బ్రహ్మరథం పట్టారు. గడిచిన ఐదేళ్ల కాలంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పేద, మధ్యతరగతి ప్రజల సంక్షేమ అభివృద్ధి కోసం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల ద్వారా చేకూరిన ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని ప్రజలు మంచి ప్రభుత్వానికి సంపూర్ణ మద్దత్తు ఇవ్వాలని రూరల్ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి కోరారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గం పోటీ చేస్తున్న తనను, నెల్లూరు పార్లమెంటు ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న వేణుంబాక విజయసాయిరెడ్డిని ప్రజలు ఆశీర్వదించాలని ప్రజల వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి వైఎస్ఆర్సీపీతోనే సాధ్యమవుతుందని రూరల్ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు. పేదరికం నియంత్రించే చర్యలు తీసుకున్నప్పుడే నిజమైన అభివృద్ధి సాధ్యమవుతుందని ఆదిశగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పేద ప్రజల ఆర్థిక తోడ్పాటు అందించేందుకు చర్యలు చేపడుతున్నారని రూరల్ వైస్సార్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి చెప్పారు. విద్య, వైద్యం, ఆర్థిక సహకారం పరిపూర్ణంగా అందించినప్పుడే పేదరికంను నిర్మూలించడం జరుగుతుందని ఆ లక్ష్యంతోనే ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి పేద ప్రజలకు అందిస్తున్న విషయాన్ని ప్రజలు ఒకసారి ఆలోచించాలని వైసీపీ రూరల్ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి సూచించారు. ఎన్నికల ప్రచార నిమిత్తం కొమరపూడి గ్రామానికి విచ్చేసిన నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి సమక్షంలో ఆ గ్రామస్తులు పలువురు వైఎస్ఆర్సిపిలో చేరారు. పార్టీలో చేరిన వారికి వైసీపీ కండువా కప్పి వైఎస్ఆర్సీపీలోకి రూరల్ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బూడిద విజయ్ కుమార్, కొమరపూడి వైసీపీ నాయకులు నెట్టెం శ్రీధర్ రెడ్డి, గట్టుపల్లి ప్రసాద్, చంద్రగిరి చిన్నయ్య, ముత్తంగి వెంకటేశ్వర్లు, సుధాకర్, వల్లభనేని రమణమ్మ, కందమూరు ఎంపీటీసీ శ్రీనివాసులురెడ్డి, వేమిరెడ్డి హరికృష్ణ రెడ్డి, వేమిరెడ్డి హరిశివారెడ్డి తదితరులు తోపాటు ములుముడి గ్రామ వైస్సార్సీపీ నాయకులు దొడ్ల మస్తానయ్య యాదవ్, మురళి, చెంచయ్య, అంకయ్య, శీనయ్, కొమరపూడి - ములుముడి



గ్రామాలలో జరిగిన ఇంటింటా ఎన్నికల ప్రచారం కార్యక్రమంలో వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డికి మద్దత్తుగా జిల్లా పరిషత్ అధ్యక్షురాలు ఆనం అరుణమ్మ, నగర మేయర్ పోట్లూరు స్రవంతి జయవర్ధన్, మాజీ డీసీసీబీ అధ్యక్షులు ఆనం విజయకుమార్ రెడ్డి, నెల్లూరు విజయ డైరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి, ప్రముఖ న్యాయవాది మలిరెడ్డి కోటారెడ్డి, రాష్ట్ర సేవాదళ్ అధ్యక్షులు మాలెం సుధీర్ కుమార్ రెడ్డి, రాష్ట్ర వైసీపీ బీసీ సెల్ కార్యదర్శి సిహెచ్ హరిబాబు యాదవ్, జిల్లా వైసీపీ ప్రధాన కార్యదర్శి లంక రామ శివారెడ్డి, జిల్లా వైస్సార్సీపీ మహిళా అధ్యక్షురాలు మొయిల్లా గౌరీ, సీనియర్ నాయకులుషేక్ ఖాజావలి, మండల జెసిఎస్ కన్వీనర్ మోయిల్ల సురేష్ రెడ్డి, రొంపిచర్ల సుబ్బారెడ్డి, మాదా బాబు, షేక్ ఖలీల్ తదితరులు పాల్గొన్నారు. కొమర పూడి ములుముడి గ్రామాల వైస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# డాక్టర్ శివ కల్పన ఆధ్వర్యంలో ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవం ర్యాలీ

ఉదయగిరి వాస్తవ తెలంగాణ ప్రతినిధి : ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవం ర్యాలీ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పెంచలయ్య మరియు జిల్లా క్షయ కుష్టు ఎయిడ్స్ నియంత్రణ అధికారి డాక్టర్ ఖాదర్ వలీ ఆదేశాల ప్రకారం గండిపాలెం పీహెచ్సీ పరిధిలో ఉదయగిరి గ్రామంలో గండిపాలెం వైద్య అధికారిని డాక్టర్ ఎం శివ కల్పన ఆధ్వర్యంలో క్షయ వ్యాధి తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి చికిత్స గురించి స్థానిక క్రేసెంట్ పాఠశాల విద్యార్థులకు అవగాహన కల్పించి విద్యార్థులు మరియు వైద్య సిబ్బందితో ప్రపంచ క్షయ వ్యాధిపై ర్యాలీ నిర్వహించడం. టీబి వ్యాధి ఓడాలి– దేశం గెలవాలి, కళ్ళ పరీక్షతో–క్షయ నిర్ధారించుకో, చేయి చేయి కలుపుదాం క్షయ వ్యాధిని తరుముదాం అనే నినాదాలతో పురవీధులలో ర్యాలీ నిర్వహించి స్థానిక పంచాయతీ బస్టాండ్ నందు మానవహారం ఏర్పాటు చేశారు. బీఎస్సీ వైద్యాధికారి డాక్టర్ ఎం శివ కల్పన మాట్లాడుతూ క్షయ వ్యాధిని మొదటి దశలో కనుగొన్నచో మందుల ద్వారా చికిత్స నిర్వహించిన తెలిపారు. లక్షణాలు వారం రోజుల నుంచి జ్వరం దగ్గు కళ్ళ పడుట లక్షణాలు వెంటనే సిబ్బంది ద్వారా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు సామాజిక ఆరోగ్యకేంద్రాలలో గల్ల పరీక్ష చేసుకోవాలని తెలియజేసారు గల్ల పరీక్షలో పాజిటివ్ నిర్ధారణ అయితే బరువు ప్రకారం ఆరు నెలలు మందులు ఇచ్చి నయం చేస్తారని




తెలిపారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ శివకుమారి,మలేరియా సబ్ యూనిట్ అధికారి నౌషద్ బాబు,పర్యవేక్షకులు చెన్నయ్య, అంకమ్మ ,టీబి సూపర్వైజర్ భోగ్యం వెంకటేశ్వర్లు ,మురళి శ్రీనివాసులుఆరోగ్య కార్యకర్తలు ఆశా కార్యకర్తలు ఉపాధ్యాయులు పాల్గొన్నారు

# ఉదయగిరి జిల్లాను ఏర్పాటు చేయండి

**నారా భువనేశ్వరికి కలసపాడు వాసుల అభ్యర్థన**

ఉదయగిరి వాస్తవ తెలంగాణ ప్రతినిధి : అన్నీ రంగాల్లో వెనుకబడిన ఉదయగిరి ప్రాంతాన్ని ప్రత్యేక జిల్లా ఏర్పాటు చేసి అభివృద్ధి చేయాలని కడప జిల్లా, కలసపాడు మండల వాసులు తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు సతీమణి నారా భువనేశ్వరిని కోరారు. చంద్రబాబు అరెస్టు జీర్ణించుకోలేక మ–రణించిన సగిలి డేవిడ్ కుటుంబాన్ని పరామర్శించేందుకు ఆమె శుక్రవారం కలసపాడు మండలం, హృదయపేట గ్రామానికి విచ్చేశారు. ఈ సందర్భంగా వారు ఉదయగిరి జిల్లా ఆకాంక్షను భువనేశ్వరికి తెలియజేశారు. నైసర్గిక స్వరూపం, వాతావరణ పరిస్థితులు, జీవన ప్రమాణాలు ప్రతిపాదిత ఉదయగిరి జిల్లాలో సారూప్యత, ఏకత ఉన్నాయని పేర్కొన్నారు. ఉదయగిరి, ఆత్మకూరు, కనిగిరి, బద్వేల్, గిద్దలూరు నియోజకవర్గాల్లోని 22 మండలాలను కలిపి జిల్లాగా చేయాలని వివరించారు. ఈ అభ్యర్దన పట్ల భువనేశ్వరి ఆసక్తి కనపరిచారు. చంద్రబాబు దృష్టికి తీసుకెళతానన్నారు. తన వంతు



సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు.కుటుంబ సభ్యుని కోల్పోయి పుట్టెడు దుఃఖంలో ఉన్న డేవిడ్ కుటుంబ సభ్యులు కుటుంబ శ్రేయస్సు కన్నా ప్రాంతము బాగు గురించి ఆలోచించి భువనేశ్వరిని కోరడం అందరిమనసులు కలిసివేసినాయి

# 365 రోజులూ ప్రజలకు అందుబాటులో ఉంటా

**ప్రజా సమస్యల పరిష్కారానికే నా మొదటి ప్రాధాన్యత**
**ఉదయగిరిని అభివృద్ధి పథాన నడిపిస్తా**
**రాష్ట్రంలోనే అత్యధిక మెజారిటీ ఉదయగిరిలో నమోదు కావాలి**
**ప్రతిపక్ష అభ్యర్దులు ఎన్ఆర్ఐలు, విదేశాల్లో వ్యాపారాలు చేసే వ్యక్తులు**
**ఎన్నికల ప్రచారంలో ఎంపీ విజయసాయి రెడ్డి**

ఉదయగిరి, మార్చి 22: వాస్తవ తెలంగాణ ప్రతినిధి : ప్రజాసమస్యల పరిష్కారమే ప్రథమ కర్తవ్యంగా పనిచేస్తానని, రాజకీయాలు తప్ప వేరే వ్యాపకాలు తనకేమీ లేవని రాజ్యసభ సభ్యులు, వైఎస్సార్సీపీ నెల్లూరు పార్లమెంట్ అభ్యర్థి శ్రీ వి. విజయసాయి రెడ్డి అన్నారు. ఉదయగిరి నియోజకవర్గం జలదంకి మండలం జమ్మలపాలెం లో ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్లో నిర్వహించిన వైఎస్సార్సీపీ కార్యకర్తలు, అభిమానులు ఆత్మీయ సమావేశంలో పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీ మేకపాటి రాజగోపాల్ రెడ్డి, రాజ్యసభ సభ్యులు బీదా మస్తాన్ రావు, వైఎస్సార్సీపీ నెల్లూరు జిల్లా అధ్యక్షులు పర్వతనేని శ్రీనివాస్ రెడ్డి, ఇతర ప్రముఖులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా విజయ–సాయి రెడ్డి మాట్లాడుతూ తాను నెల్లూరులో ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటానని, ఢిల్లీలో పార్లమెంటుకు, కాబోయే రాష్ట్ర పరిపాలన రాజధాని విశాఖపట్నం కి వెళ్లినపుడు నెల్లూరులోని తన కార్యాలయం నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా, ఫోన్ ద్వారా ప్రజలకు, నాయకులకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని అన్నారు. ఉదయగిరి నియోజకవర్గం తెదేపా అభ్యర్థి కాకర్ల సురేష్ ఒక ఎన్ఆర్ఐ అలాగే మరో అభ్యర్దికి ఆఫ్రికాలో, ఇండోనేషియా, దుబాయ్ లో వ్యాపారాలు ఉన్నాయి. గత 5 సంవత్సరాల కాలంలో తేదేపా అభ్యర్దులుగా ప్రకటించిన వారు ఎన్ని రోజులు ఇండియాలో ఉన్నారో చెప్పాలని డిమాండ్ చేశారు. అటువంటి వారిని ఎన్నుకుంటే ప్రజలకు ఏ విధంగా సేవ చేయగలరో ఓటర్లు ఆలోచించాలని కోరారు. తాము ఎన్ఆర్ఐలు కామని, విదేశాల్లో వ్యాపారాలు లేవని, ప్రజా సమస్యలు పరిష్కారం కోసం పనిచేసే ఫుల్ టైం రాజకీయ–ఎవేత్తలమని అన్నారు. హా1983లో మేకపాటి రాజమోహన్ రెడ్డి రాజకీయంలో ప్రవేశించారని 45 సంవత్సరాలుగా విశ్రాంతి లేకుండా ప్రజాసేవలో మేకపాటి కుటుంబం ఉందని అన్నారు. హాౌతం రెడ్డి భౌతికంగా మన మధ్య లేకున్నా ఆయన ఉదయగిరికి చేసిన సేవలతో ఇక్కడి ప్రజల గుండెల్లో శాశ్వతంగా నిలిచిపోయారని అన్నారు. ప్రజలకు ఎల్లవేళలా తోడుగా ఉండే మేకపాటి కుటుంబానికి నియోజకవర్గ ప్రజలు వెన్నుదన్నుగా నిలవాలని, ఓటుతో ఆశీర్వదించాలని కోరారు. అభివృద్ధిపై తప్పుడు ప్రచారం చేస్తున్న ప్రతిపక్షాలు ఒక్క నెల్లూరులోనే రెండు పోర్టులు ఉన్నాయని గ్రహించాలని, రామాయపట్నం పోర్టు జగన్ ప్రభుత్వంలో రికార్డు సమయంలో నిర్మించబడిందని గ్రహించాలని అన్నారు. అభివృద్ధి జగనలేదన్న ప్రతిపక్షాలు నోళ్లు సమాధానంలో మూయించాలని కోరారు. సోమశిల ప్రాజక్టుకు సంబందించి పూడికతీత పనులు ప్రారంభమయ్యాయని. అక్కడి నుంచి నీటిని చెరువుల్లోకి తీసుకొచ్చి జలదంకి సాగునీటి, తాగునీటి కష్టాలు శాశ్వతంగా తీరిపోతాయని అన్నారు. ఉదయగిరిలో రోడ్లు అభివృద్ధి చేసి చేపిస్తామని. రోడ్లు విస్తరణ, రోడ్లు మరమ్మత్తులు చేపడతామని అన్నారు. ఉదయగిరి నియోజకవర్గంలో నాలుగు సంవత్సరాల క్రితం ఇళ్ల స్థలాలు చదును చేసిన దానికి బిల్లులు పెండింగ్ లో ఉన్నట్లు తమ దృష్టికి వచ్చిందని. దాన్ని హాన్నికల కోడ్ అనంతరం క్లియర్ చేస్తామని అన్నారు. హాలాగే ఉదయగిరి నియోజక వర్గానికి చెందిన సమస్యలు తమ దృష్టికి తీసుకొస్తే తప్పక పరిష్కరిస్తామని అన్నారు. ఉదయగిరి నియోజకవర్గాన్ని రాజగోపాల్ రెడ్డితో కలిసి అభివృద్ధి పథంలో నడిపిస్తానని హామీ ఇచ్చారు. గత 5 సంవత్సరాలుగా అభివృద్ధి,



సంక్షేమ పాలన అందించిన దేశంలో ఆంధ్రప్రదేశ్ ను అగ్రస్థానంలో నిలబెట్టిన హాఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి ప్రతిఫలం అందించాల్సిన సమయం ఆసన్నమయిందని, వైఎస్సార్సీపీ అభ్యర్థులను ఓటుతో ఆశీర్వదించి జగన్మోహన్ రెడ్డిని మరోమారు ముఖ్యమంత్రి చేసుకోవాలని కోరారు. రాష్ట్రంలోనే అత్యధిక మెజారిటీతో వైఎస్సార్సీపీ అభ్యర్దులను ఉదయగిరి ప్రజలు గెలిపించాలని అన్నారు. హాగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం గడిచిన 5 ఏళ్లలో చేపట్టిన కార్యక్రమాలు, పార్టీ ద్వారా నిర్వహించిన కార్యక్రమాలు ప్రతి గడపకీ గుర్తు చేయడం ద్వారా ప్రజలు వైఎస్సార్సీపీకి తప్పక ఓటు వేస్తారని అన్నారు. రాష్ట్రంలో వై నాట్ 175 అన్నది పార్టీ లక్ష్యమని, అది నినాదం కాదని, ప్రజల సహకారంతో లక్ష్యాన్ని చేరుకోవచ్చని అన్నారు. రాష్ట్రంలో 87 శాతం కుటుంబాలు ఏదో ఒక రూపంలో వివిధ పథకాల కింద లబ్దిపొందాయని అన్నారు. నెల్లూరు పార్లమెంట్ అభ్యర్దిగా తననూ, ఉదయగిరి ఎమ్మెల్యే అభ్యర్దిగా మేకపాటి రాజగోపాల్ రెడ్డి కి ఓటు వేసి గెలిపించాలని కోరారు. తనకు ప్రజలకు సేవ చేసుకునే అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి ఎల్లవేళలా రుణపడి ఉంటానని, మీలో ఒకడిగా ఉంటానని, ప్రజాశేయస్సే తన శ్రేయస్సుగా పని చేస్తానని ప్రమాణం చేసి చెబుతున్నానని విజయసాయి రెడ్డి అన్నారు. ఉదయగిరిలో వైఎ–స్సార్సీపీకి 40 వేల మెజారిటీ అంతకు ముందు ఉదయగిరి ఎమ్మెల్యే అభ్యర్థి మేకపాటి రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ ఉదయగిరిలో వైఎ–స్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్దులకు 40వేల మెజారిటీ కానుకగా అందించాలని ఈ మేరకు కార్యకర్తలు శక్తి వంచన లేకుండా కృషి చేయాలని కోరారు. వైఎస్సార్సీపీ ప్రభుత్వంలో ప్రతి ఇంట్లోనూ లబ్దిదారులు ఉన్నారని, లక్ష నుంచి 5 లక్షల వరకు ఏదో ఒక పథకం కింద లబ్ది పొంది ఉన్నారని వారంతా జగన్మోహన్ రెడ్డిని మరోమారు ముఖ్యమంత్రి చేయాలని బలంగా కోరుకుంటున్నారని అన్నారు. తాను గడప గడపకూ కార్యక్రమంలో ప్రతి ఇంటి గడప లో అడుగుపెట్టానని ప్రజలందరి అభిప్రాయాలు తెలుసుకున్నానని అన్నారు. సుపరిపాలనతో చరిత్రలో నిలిచిపోయే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని, ఆయన రుణం తీర్చుకునే అవకాశం ఇప్పుడు మనకు కల్గిందని అన్నారు. అలాగే జలదంకి ప్రాంతానికి సాగునీటి కష్టాలకు ఎంపీ విజయసాయి రెడ్డి సహకారంతో తీర్చగలిగాలనని అన్నారు. అలాగే ఉదయగిరి నియోజక వర్గాన్ని ఎంపీ విజయసాయి రెడ్డి సహకారంతో అభివృద్ధి చేసి చూపిస్తానని అన్నారు.కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు బీదా మస్తాన్ రావు, పార్టీ జిల్లా అధ్యక్షులు పర–్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, అభినయ్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, దశరథ రాంరెడ్డి, కార్యకర్తలు, నాయకులు, ఇతరులు పాల్గొన్నారు.హా



# విపిఆర్ తో భేటీ అయిన ఆనం రామనారాయణరెడ్డి

నెల్లూరు (వాస్తవ తెలంగాణ బ్యూరో ఇంచార్జ్ ):రాజ్యసభ సభ్యులు, టిడిపి నెల్లూరు ఎంపీ అభ్యర్థి శ్రీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి తో మాజీ మంత్రి వర్యులు , ఆత్మకూరు తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీ ఆనం రామనారాయణ రెడ్డి భేటీ అయ్యారు. శుక్రవారం నెల్లూరులోని విపిఆర్ ఇంటికి చేరుకున్న ఆయన వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి తో భేటీ అయి వివిధ అంశాలపై చర్చించారు. ఎన్నికల్లో ఎలా ముందుకు వెళ్లాలన్న దానిపై సమాలోచనలు చేశారు.

# విద్యార్థులలో అంతర్గతంగా దాగి ఉన్న సామర్ధ్యాలను, నైపుణ్యాలను వెలికి తీసే విధంగా బోధన ఉండాలి

ఉదయగిరి వాస్తవ తెలంగాణ ప్రతినిధి :ఉదయగిరి మండల విద్యాశాఖ అధికారి 1 షేక్ మస్తాన్ వలి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఉదయగిరి ఎస్.బి ఆకస్మిక తనిఖీ చేయడం జరిగినది. ఈ సందర్భంగా విద్యాశాఖ అధికారి అన్ని తరగతుల విద్యార్థుల పఠన అభ్యసన నైపుణ్య సామర్ధ్యాలను పరిశీలిస్తూ గణిత విషయం నందు విద్యార్థుల సామర్ధ్యాలను పరిశీలిస్తూ విద్యార్థుల సామర్ధ్యాలు వారి తరగతి స్థాయి కంటే మిన్నగా ఉన్నవని ఉపాధ్యాయులను విద్యార్థులను అభినందించారు. ముఖ్యంగా ఫీక్టోరియల్ డిక్షనరీలు విద్యార్థులు ప్రతిరోజు పాఠశాలకు తీసుకుని వస్తూ ఉపాధ్యాయుల మార్గదర్శనతో ప్రతిరోజు చదవాలని, లైబ్రరీ బుక్స్ ను విద్యార్థులచే ప్రతిరోజు చదివిస్తూ అందులోని నీతిని వారు గ్రహించే విధంగా చేయాలని తెలియజేశారు. ఏప్రిల్ లో జరిగే ఎస్ ఏ 2 పరీక్షలకు విద్యార్థులు సన్నద్ధంగాఉండాలని తెలియజేశారు.ఎన్నికల నియ–మావళి అమలులో ఉన్నందున పాఠశాలలలో రాజకీయ నాయకుల ఫోటోలు కనపడకుండా నియమావళి అమలు చేయాలని, మిగిలి ఉ



న్న నాడు నేడు పనులను నాణ్యమైన వస్తువులను వాడుతూ నాణ్యతతో త్వరితగతిన పూర్తి చేయాలని తెలియజేశారు.

# పోరాటయోధుడు కు టిక్కెట్ కేటాయింపు పై అధిష్టానానికి కృతజ్ఞతలు భవనాసి సురేష్



నెల్లూరు (వాస్తవ తెలంగాణ ప్రతినిధి ): మాకు అత్యంత ఆప్తులు నేనున్నానని భరోసా ఇచ్చే నాయకుడు జిల్లాలోని తెలుగుదేశం పార్టీకి పోరాటయోధుడు మాజీ మంత్రివ–ర్యులు గౌరవనీయులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి అన్నకి సర్వేపల్లి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా ప్రకటించినందుకు భవనాసి సురేష్ అధిష్టానానికి కృతజ్ఞతలు తెలియజేసారు.అలాగే చంద్రమోహన్ రెడ్డి అన్నకి మనస్ఫూర్తిగా శుభాకాంక్షలు తెలియజేస్తూనన్నారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ తప్పనిసరిగా 2024 లో అత్యంత మెజార్టీతో సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి మా అన్న గెలవబోతున్నారని చెప్పే దానికి ఎటువంటి సందేహం లేదు ఇది తథ్యం అని భవనాసి సురేష్ విశ్వాసం వ్యక్తం చేసారు.

# గండిపాలెం జలాశయాన్ని సందర్శించిన ట్రైన్ కలెక్టర్ సంజన

ఉదయగిరి వాస్తవ తెలంగాణ ప్రతినిధి :ఉదయగిరి మండల పరిధిలోని గండిపాలెం జలాశయాన్ని ట్రైనీ కలెక్టర్ సంజన సిన్హా సందర్శించారు జలాశయ నిర్మాణము వాటి స్థితిగతులు కుడి ఎడమ కాలువల వల్ల నీటిపారుదల క్రస్ట్ తదితర అంశాలను అడిగి తెలుసుకున్నారు ఈమె వెంట ఈ ఈ ఆర్ వెంకటేశ్వర్లు డి ఈ చంద్రమౌళి ని అడిగి తెలుసుకున్నారు



# చిత్తలూరులో జొన్నలను పరిశీలించిన జిల్లా వ్యవసాయ అధికారి

చేజర్ల మార్చి 22 (వాస్తవ తెలంగాణ ప్రతినిధి)మండలంలోని చిత్తలూరు గ్రామంలో పండన జొన్నలను జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శ్రీమతి సత్యవాణి శుక్రవారం పరిశీలించారు.జొన్నలు ప్రస–్తుతం బయట మార్కెట్ లో ఒక క్వింటాళ్ల 2400 రూపాయలు కొనుగోలు జరుగుతుందని రైతులు తెలిపారు. తేమ శాతం మరియు ఇతర నాణ్యత ప్రమాణాలకు తగినట్లుగా ఉంటే మార్క్ ఫెడ్ వారు ఒక క్వింటా 3180 రూపాయలకు కొనుగోలు చేస్తారని తెలిపారు.దాని కొరకు రైతులు రైతు భరోసా కేంద్రాలలో రిజిస్ట్రేషన్ చేయుంచుకోవాలని అన్నారు.వరి ధాన్యానికి కూడా ధర బాగుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏడిఏ నర్సాజి రావు ఏఈఓ విఏఏ రైతులు పాల్గొన్నారు.



# న్యాయ సహాయ బాధ్యతలు అప్పగింత

ఉదయగిరి నియోజకవర్గ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి కాకర్ల సురేష్

ఉదయగిరి వాస్తవ తెలంగాణ ప్రతినిధి : ఉదయగిరి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ జనసేన భాజపా ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి కాకర్ల సురేష్ సార్వత్రిక ఎన్నికల్లో నియోజకవర్గంలోని ఎనిమిది మండలాల్లో టిడిపి నాయకులకు కార్యకర్తలకు అవసరమైనటువంటి న్యాయ సహ–ాయం అందించేందుకు పూర్తిస్థాయి బాధ్యతలు, అలాగే ఎమ్మెల్యే అభ్యర్థి కాకర్ల సురేష్ తరపున ఎన్నికల రిటర్నింగ్ అధికారికి అవ–సరమైనటువంటి న్యాయ సహాయం అందించుటకు నియోజకవర్గ టిడిపి లీగల్ సెల్ అధ్యక్షులు సంధి రెడ్డి రామారావుకు అప్పగించారు.ఈ సందర్భంగా ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి కాకర్ల సురేష్ మాట్లాడుతూ ప్రస్తుత సార్వత్రిక ఎన్నికల కోడ్ అమల్లో ఉన్న నేపథ్యంలో ఎనిమిది మండలాల ముఖ్య నాయకులు కార్యకర్తలకు అవసరమైనటువంటి న్యాయసహాయం ఆయన అందిస్తారని ఆయనను సంప్రదించవలసిందిగా తెలియజేశారు. ఏ సమయంలో అయినా ఎటువంటి న్యాయ సహాయం అవసరమైన ఆయన



అందుబాటులో ఉంటారని ఏ సమయంలో అయినా ఆయనను సంప్రదించవచ్చని ఈ క్రింద ఫోన్ నెంబర్లకు 7780582412 ,9441768202 వెంటనే ఫోన్ చేసి విషయం తెలియపరచవచ్చని తెలియజేశారు.

# రఘునందన్ రావుని సన్మానించిన సంగారెడ్డి అసెంబ్లీ ఇంచార్జ్ పులిమామిడి రాజు



సదాశివపేట,వాస్తవ తెలంగాణ న్యూస్: సదాశివపేట మండలం ఆత్మకూరు గ్రామంలో బీజేపీ మండల అధ్యక్షులు సుధాకర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బూత్ అధ్యక్షులు, శక్తి కేంద్రం ఇంచార్జ్ ల ముఖ్య సమావేశం నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అథితి మాధవనేని రఘునందన్ రావు హాజరైనారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పులిమామిడి రాజు మాట్లాడుతూ రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో ప్రతి ఒక్కరు కూడా కష్టపడి పనిచేస్తే సులువుగా విజయం సాధించవచ్చునని. మన ప్రధాని మోదీ గారు ప్రవేశపెట్టిన పథకాలను ఇంటింటికి వెళ్లి తెలియపరచాలని, కచ్చితంగా సంగారెడ్డి నియోజకవర్గం నుంచి లక్షకు పైగా ఓట్లు సాధించాలని, ఇప్పటికే ప్రజలందరూ కూడా భారతీయ జనతా పార్టీకే తమ ఓటు వేయడానికి సిద్ధంగా ఉన్నారని, దీనిని దృష్టిలో ఉంచుకొని బూత్ అధ్యక్షులు, శక్తి కేంద్రం ఇన్చార్జిలు ఈ 50 రోజులు కష్టపడినట్లయితే మెదక్ పార్లమెంటు సీటును కైవసం చేసుకోవచ్చని తెలియ జేశారు. దుబ్బాక టైగర్, మేధావి, అడ్వకేట్, వాక్చాతుర్యం కలిగిన వ్యక్తి, కొట్లాడి సాధించే మనస్తత్వం ఉన్నటువంటి రఘునందన్ రావుని మనకు అందించినందుకు గాను మోదీ కి కృతజ్ఞతలు తెలియజేశారు. మనం రఘున్నను గెలిపించినట్లయితే మెట్రో రైలు సాధన కొరకై కృషి చేస్తారని అదేవిధంగా మన మెదక్ పార్లమెంటును అభివృద్ధి పథకంలో తీసుకెళ్తారని, ఇది కేవలం రఘున్న ఎన్నిక కాదని మోదీ ఎన్నికని గుర్తుచేశారు. ఇట్టి కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి, ప్రధాన కార్యదర్శులు ఓడెల మాణిక్ రావు, కొల్కూరి రాజశేఖర్, మెదక్ పార్లమెంట్ ఇంచార్జ్ కోవూరి సంగమేశ్వర్, విష్ణువర్ధన్ రెడ్డి, కొండాపురం జగన్, తోట చంద్రశేఖర్, శేఖర్, హన్మంత్ రెడ్డి, పవన్, రాకేష్, సందీప్, ద్వారకా రవి, రవి శంకర్, బీజేపీ నాయకులు, మండల అధ్యక్షులు, శక్తి కేంద్రం ఇంచార్జిలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

Editor, printer, published Owned by CHINTHALA RAMAKRISHNA Gummadidala ,(M&V) SANGAREDDY DIST TELANGANA State 502313 ph: 8499902850/ RNI NO:TEL TEL02028